


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
సోమవారం 28 ఏప్రిల్ 2025





## అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు జాబితాను
### పరిశీలిస్తున్న ఎంపీడీవో సంగ్రామ్






మిగతా 4లో

## వర్షం మాటున లీ ఫార్మా పరిశ్రమ నిర్వాకం

- వాతావరణం లోకి విషవాయువులు విడుదల
- స్థానికుల ఆరోగ్యాలపై ప్రభావం



మిగతా 5లో

## చేజారి పోతున్న కాంగ్రెస్ పార్టీ

- కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి
- సమన్వయం చేయలేక పోతున్న నియోజక వర్గ ఇంచార్జీలు
- గ్రామ గ్రామాన గ్రూపులే గ్రూపులు
- పట్టించుకొని జిల్లా పార్టీ అధ్యక్షుడు
- ప్రజల మన్ననలు పొందలేక పోతున్న కాంగ్రెస్
- జాడ లేని స్థానిక ఎన్నికలతో పల్లెల్లో, గ్రామాల్లో వెనుకబడిపోతున్న అభివృద్ధి
- పడకేస్తున్న పారిశుధ్యం

మిగతా 4లో

## రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఫార్మసిస్టులు



మిగతా 5లో

## బాలాజీ నగర్ లో మిషన్ భగీరథ పైపైన్ లీకేజీ తాగునీరు వృధా



మిగతా 5లో

## బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొనడం నా అదృష్టం

: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



మిగతా 5లో

# మే 8 న దుబ్బాక పురపాలక సంఘం దుకాణాల బహిరంగ వేలం

## : దుబ్బాక పురపాలక కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ,మేజర్ న్యూస్ : దుబ్బాక పురపాలక సంఘ పరిధిలోని పోచమ్మ దేవాలయము వద్ద గల పురపాలక సంఘం దుకాణముల సముదా యమం-లో షాప్ నం. 3 ఎస్.సి. షాపు నం. 4 స్వయం సహాయక గ్రూపులకు చెందిన షాప్ లకు అదేవిదంగా లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద మొదటి అంతస్తులో గల 6 వాణిజ్య దుకాణముల సముదాయంలో షాప్ నం. 8, 10, 12 జనరల్ షాప్ నం. 9 ఎస్.సి. షాప్ నం. 11 స్వయం సహాయక గ్రూపులు షాప్ నం. 13 ఎస్.టి. షాప్స్ లకు అదేవిదంగా రెండు పడక గదుల గృహముల వద్ద గల 4 వాణిజ్య దుకాణముల సముదాయములో షాప్ నం. 1 వికలాంగులు షాప్ నం. 5 జనరల్, షాప్ నం. 7 ఎస్.టి. షాప్ నం. 8 నాయిబ్రహ్మణ వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటిలకు ఈ నెల 23 న నిర్వహించిన బహిరంగ వేళములో ఎవరు పాల్గొన నందున తిరిగి ఇట్టి షాప్ లకు బహిరంగ వేళం వేయుటకు ప్రత్యేక అధికారి ఆమోదం తెలిపినారని మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ షాపులకు పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగ వేళము మే 08 న ఉదయం: 11.00 గం. ల వేళము వేయడం జరుగుతుందని కమీషనర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇట్టి బహిరంగ వేళము ధరఖాస్తు పారములు ఈ నెల 29 న ఉదయం: 10.00 గం. ల నుండి మే 07 రోజు సాయంత్రం 5.00 గం. ల వరకు స్వీకరించబడునని తెలిపారు. వేలములో పాల్గొనేవారు పోచమ్మ గుడి వద్ద గల షాప్స్ నకు బహిరంగ వేళములో పాల్గొను వ్యక్తులు గుర్తింపు పొందిన ఏదైనా బ్యాంక్ నుండి రూ: 50,000/- కమీషనర్ పురపాలక సంఘం దుబ్బాక పేరున దారావత్తు డి.డి. రూపేణ దరఖాస్తుతో పాటు జత చేసి సమర్పించాలి, లాల్ బహదూర్ శాస్త్రి వద్ద రెండు పడక గదుల వద్ద గల షాప్స్ నకు బహిరంగ వేళములో పాల్గొను వ్యక్తులు గుర్తింపు పొందిన ఏదైనా బ్యాంక్ నుండి రూ: 25,000/- కమీషనర్ పురపాలక సంఘం దుబ్బాక పేరున దారావత్తు డి.డి. రూపేణ దరఖాస్తుతో పాటు జత చేసి సమర్పించాలని అన్నారు.దరఖాస్తుతో పాటు నివాస ధృవికరణ పత్రం లేదా రేషన్ కార్డు , రిజర్వేషన్ షాపునకు కుల ధృవీకరణ పత్రం, వికలాంగుల సర్టిఫికేట్, స్వయం సహాయక గ్రూపుల వివరాలు జతపరచవలెను.పోచమ్మ గుడి వద్ద గల షటర్ ఒక్కంటికి నెలకు రూ: 7,000/-, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద షేటర్ నకు రూ: 1500/-, రెండు పడక గదుల గృహముల వద్ద రూ: 3000/- చొప్పున వేళం ప్రారంభ ధరగా నిర్ణయించినట్లు చెప్పారు.మిగతా వివరాల కోసం మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య



మద్దూరు/మేజర్ న్యూస్: పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం గాగిలాపూర్ గ్రామానికి చెందిన బోడ పట్ల బాలరాజు (29) తనకి ఎన్ని పెళ్లి సంబంధాలు చూసిన ఎక్కడ పెళ్లి సంబంధం కుదరకపోవడంతో మానసిక వేదనకు గురై మద్యానికి బానిస అయ్యాడని ఆయన తెలిపారు. తన తమ్ముడు బోడపట్ల రాజేందర్ వివాహం ఈనెల 23న జరగడంతో తన పెళ్లి ఇక కాదని నిశ్చయించుకొని తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహ త్యాయత్నం కి పాల్పడినట్లు తెలిపారు. తన అన్నవరసైనా మహేష్ కు ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే వ్యవసాయ భావి వద్దకు వెళ్లి చూడగా అప్పటికే బాలరాజు స్పృహ కోల్పోయి పడి ఉన్నట్లు తెలిపారు. తనని వెంటనే ఓ ప్రైవేట్ వాహనంలో చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా తాను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తల్లి అంజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

# వరంగల్ బహిరంగ సభకు తరలి వెళ్ళిన గులాబీ దండు



దుబ్బాక ,మేజర్ న్యూస్ : బి ఆర్ ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని 25 వ సంవత్సరాలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమ దళపతి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు దుబ్బాక లోని దుబ్బాక బస్టాండ్ వద్ద పెద్ద గుండవెల్లి గ్రామంలో తిమ్మాపూర్ గ్రామంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదిలించినా సారే కెసిఆరే కావాలని కోరుకుంటున్నారని ఎన్నికలు ఏవైనా బి ఆర్ ఎస్ ఘనవిజయం సాధించడం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనాడు కెసిఆర్ పిడికెడు మందితో కలిసి టి ఆర్ ఎస్ పార్టీ ని ఏర్పాటు చేసి ఎన్ని ఆటుపోట్లు అవమానాలు ఎదురైనా ఎదురొడ్డి పోరాటం సాగించడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ కోసం ఆమరణ దీక్ష చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. 25ఏళ్ల బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు ఒక పండుగలా జరుగుతున్నాయన్నారు. ఉద్యమాల గడ్డ బి ఆర్ ఎస్ అడ్డా దుబ్బాక నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో బహిరంగ సభకు బయలుదేరుతున్నారు. ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ వేడుకలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఊరూవాడల నుంచి ఉప్పెనలా గులాబీ దండు కదిలి వొచ్చి సభను విజయవంతం చేస్తారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి వరంగల్ లోని ఎల్కుతుర్తిలో జరుగుతున్న బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు మండల రైతు సమన్వయ సమితి



అధ్యక్షులు పట్లోళ్ల దుర్గా రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి మాజీ ఎంపిటిసి అంజిరెడ్డి మాజీ సర్పంచ్ గంజాయి సంగయ్య నాయకులు పెంటయ్య సంగయ్య బేగరి ప్రవీణ్ అవుట్ సంగమేష్ రాములు పలువాట్ల బల్ రాజు శ్రీను నాగేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

## - పహాల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్లో పహాల్గాం ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈదాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పి.లక్ష్మణ రాజు సంతోష్ రెడ్డి,సంతోష్ చారి అన్నారు.కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్న కిస్టాపూర్ లో పార్టీలకు అతీతంగా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి కొవ్వొత్తులతో ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. వారి ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు.అమరులైన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి ఉగ్రవాదులను ఉగ్రవాది సంస్థలను మాదేశం నుండి లేకుండా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజీ రెడ్డి,కమలాకర్



రెడ్డి,చంద్రం,జైపాల్ రెడ్డి సలీం,శేఖర్,సాయి బాబు,నరేష్, రమేష్, బీరప్ప,శ్రీనివాస్,సాయి,ఆనంద్,రాజు,కర్ణాకర్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లచ్చ పేట మోడల్ స్కూల్లో ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

దుబ్బాక మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో భాగంగా ఆదివారం రోజున లచ్చపేట మోడల్ స్కూల్లో A B సెంటర్లలో ఉదయం 10 నుండి 12 గంటల వరకు జరిగిన 6వ తరగతి పరీక్షకు 284 మందికి గాను 266 మంది విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు 7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 243 మంది విద్యార్థులకు గాను 218 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ బుచ్చిబాబు తెలిపారు.6వ తరగతి 266/284 =93% 7వ తరగతి 103/110 =94%

8వ తరగతి 68/79 = 86

9వ తరగతి 41/46 = 89

10వ తరగతి 6/8= 75

# బారాస సభకు బయలుదేరిన నేతలు

పటాన్ చేరు మేజర్ న్యూస్ : బారాస రజతోత్సవ సభకు పటాన్ చేరు యోజకవర్గం నుండి భారీ సంఖ్యలో బారాస శ్రేణులు బయలుదేరారు, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరగబోయే భారీ బహిరంగ సభకు గ్రామ గ్రామం నుండి తరలి వెళ్ళిన కార్యకర్తలు నాయకులు, కెసిఆర్ మాట్లాడే స్పీచ్ ను వినాలి అంటూ ఉత్కంఠతో బయలుదేరిన బారాస పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.... నియోజకవర్గ వ్యాప్తంగా బారాస నేతలు వరంగల్ ల్లో జరిగే భారీ బహిరంగ సభకు బయలుదేరడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొన్నదని ఆయన తెలిపారు. గులాబీ దళం-ఉత్సాహంతో -ఉప్పొంగిన -యువత



కార్యకర్తలు వినూత్న వే ష ధ.ా ర ణ ల తో బయలుదేరడం, చాలా సంతోషం అని ఆయన తెలిపారు. కేసీఆర్ సభ అంటేనే యువతలో ఉత్సాహం ఉప్పొంగిపోతుంది. చిన్న నుండి పెద్దవారి వరకు కెసిఆర్ సభ అంటే చాలు పరుగులు పెడుతున్న పండు ముసలి వాళ్లు, రోడ్డుకు ఇరువైపులా గులాబీ దళం, ఈ గులాబి దళం చూస్తుంటే, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం పక్కా అని



ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సత్యనారాయణ, పృధ్విరాజ్, శ్రీకాంత్ గౌడ్, వెంకటేశం గౌడ్, బాల్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఐలాపూర్ మాణిక్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభ - సభకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ మండల నాయకులు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : చలో ఎల్కతుర్తి చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రథోత్సవ భారీ బహిరంగ సభ కార్యక్రమానికి సదాశివపేట మండలంలోని 29 గ్రామ పంచాయతీల నుండి సుమారు 40 బస్సుల్లో బయలుదేరిన సుమారు 1200 మంది బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు స్థానిక సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల నుండి 25 సంవత్సరాల రజతోత్సవ భారీ సభకు బయలుదేరామని మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు నచ్చక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎప్పుడెప్పుడు మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు అని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో అన్ని విధాలుగా ప్రజలకు అనేక రకాల మేలు జరిగిందన్నారు. ఈ సభతో కాంగ్రెస్ బిజెపిలకు చెమటలు పట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్, మాజీ మార్కెట్ చైర్మన్ సుధీర్ రెడ్డి,



తాజా మాజీ ఎంపిటిసిలు అమరేందర్రెడ్డి, సత్యనారాయణ, అల్లం లలిత రాములు, మాధవరెడ్డి, మన్య భాస్కర్, రవి, సుధాకర్, తాజా మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, కళావుద్దీన్, నరేష్ గౌడ్, శ్రీహరి, నల్లల కుమార్, నగేష్, సంగమేష్, మునిగే నవీన్, రమేష్, సిద్దన్న, శ్రీనివాస్, శేఖర్, దాసు, మాణిక్, శివకుమార్, అశోక్, జానీ మియా, వీరయ్య, సత్యం, సురేష్, చోటుమియా, వీరారెడ్డి ఇంకా తదితర నాయకులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

# బారాస బహిరంగ సభకు వెళ్లే బస్సులను అడ్డుకున్న మహిళలు

గుమ్మడిదల మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామస్తులు ఆదివారం బారాస బహిరంగా సభకు వెళుతున్న బస్సులను అడ్డుకున్నారు. డంపింగ్ యార్డ్ బాధితులు మాట్లాడుతూ.... పచ్చని పంట పొలాల మధ్యలో ఉన్న ఫారెస్ట్ లో చెత్త చెదారం వేసే డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదు అని దీక్ష చేపట్టారు,గుమ్మడిదల మండల ప్రజలు, ఓ పక్క దీక్ష కొనసాగుతుంటే బిమరోపక్క బారాస బహిరంగ సభ అంటూ గ్రామంలో నుండి మహిళా మణులను ప్రతి ఒక్కరిని తీసుకుపోవడం సరైన నిర్ణయం కాదు అని -నల్లవల్లి గ్రామస్తులు బస్సులను అడ్డుకున్నారు. బస్సులను అడ్డుకొని నిరసన కార్యక్రమాలు తెలిపారు, సుమారుగా ఆదివారం కి 82వ రోజు -దీక్ష కొనసాగుతుంటే -ఏ ఒక్క రాజకీయ నాయకులు వచ్చి మా గోడు వినడం లేదు అంటూ వాపోయిన




గ్రామస్తులు, ఇప్పటికైనా మా గ్రామంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలి అంటూ గ్రామస్తులు హెచ్చరించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: పేట ఎస్ఐ శంకర్




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ పేర్కొన్నారు.. శనివారం రాత్రి పెద్ద శంకరంపేట లోని ఎస్సీ కాలనీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మూఢనమ్మకాలను ఎవరు నమ్మకూడదని తెలిపారు.. మద్యం తాగి వాహనాలు నడపవద్దని.. ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.. ద్విచక్ర వాహన దారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ కూడా తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. పెద్ద శంకరంపేట పట్టణంలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపిస్తే . పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పేట పోలీస్ సిబ్బంది.. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# వరంగల్ సభకు తరలిన బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : వరంగల్లో నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ రజాతోత్సవ బహిరంగ సభకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట నుండి అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం పలు వాహనాలలో తరలి వెళ్లారు.. పెద్ద శంకరంపేటలో వి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగరవేశారు.. మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి ప్రత్యేక వాహనాలలో అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.. పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్... మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ సురేష్ గౌడ్ జంగం రాఘవులు రవీందర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు..









కొండాపూర్ మేజర్ న్యూస్: రజతోత్సవ దినోత్సవ సందర్భంగా ఈరోజు చలో వరంగల్ బహిరంగ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి తెలంగాణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చలో వరంగల్ బహిరంగ సమావేశాన్ని విజయవంతం చేయుటకు బస్సులో

# ఆవిర్భావ సభకు బిఆర్ఎస్ శ్రేణులు

తరలి వెళ్లారు. అందులో భాగంగా అందులో ఈరోజు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గుంతపల్లి తొగర్ పల్లి గ్రామ లాలోనుండి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వరంగల్ సమావేశానికి వెళ్లారు ఈ సందర్భంగా పడమటి అనంత్ రెడ్డి. ఎర్రోళ్ల రవి లు మాట్లాడుతూ తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బి ఆర్ ఎస్ తెలంగాణ సాధించిన కెసిఆర్ ను బలపరిచేందుకు 10 సంవత్సరాలు దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపి అభివృద్ధి సంక్షేమ రంగంలో దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణను నిలిపిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్ద తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ సమావేశానికి వస్తున్న సందర్భంగా లక్షలాదిగా ప్రజలు తరలి వెళ్తున్న టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ ఉద్యమ కారులు భారీగా తరలి వెళ్లారు.

# సమ్మర్ క్యాంపులతో వినోదం విజ్ఞానం




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : సమ్మర్ క్యాంపులతో పిల్లలకు వినోదంతో పాటు విజ్ఞానం అందుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల పరిదిలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈక్యాంపు ల వల్ల వినోదంతో పాటు విజ్ఞానం అందుతుందని సృజనాత్మకత పెంపొందుతుందని పేర్కొన్నాడు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు స్వేచ్ఛగా తమ భావాలను తమ ఇష్టాలను పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆటలతోపాటు వివిధ అంశాలను సమ్మర్ క్యాంపులో అందిస్తున్న ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి విద్యార్థులు ఉన్నారు.

# జీనియస్ స్కూల్ కార్నివాల్ - 2025




సదాశివపేట పట్టణ స్థానిక జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ లో జీనియస్ కార్నివాల్ 2025 పేరిట వార్షిక మరియు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సదాశివపేట మండల విశ్రాంత విద్యాధికారి అంజయ్య విచ్చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పిపి -1, గ్రేడ్- 5 విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య సార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారు ఉన్నత శిఖరాలను చేరే విధంగా ప్రోత్సహించాల్సిందిగా సూచించారు. స్కూలు యజమాన్యం మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం 2025-26 నుండి జీనియస్ స్కూల్లో రోబోటిక్స్, ఏఐ మరియు అబాకాస్, వేదిక్ మ్యాథమెటిక్స్ లను ప్రవేశపెడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన డాన్సులు తల్లిదండ్రులను ఎంతో ఆనందపరిచినాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోలా వెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రణీత, స్కూల్ టీచర్లు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు బయలుదేరిన పేట బిఆర్ఎస్ నాయకులు 19వ వార్డు ఇన్చార్జి బరాడి శివ




వరంగల్ లో జరిగే రజతోత్సవ భారీ సభకు పట్టణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. 19వ వార్డు ఇన్చార్జి బరాడి శివ వార్డులో జెండాను ఎగరవేసి అనంతరం సభకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా బరాడి శివ మాట్లాడుతూ పల్లె పల్లెనా గుబాళించిన గులాబీ జెండాలే, ప్రతి దారి గులాబీ మయమై వరంగల్ పయనమే, తెలంగాణ అంతటా ఇంటింటా పండుగ సంబరాలు. కనీవినీ ఎరగని రీతిలో కదులుతున్న గులాబీ దళాలు సభకు స్వచ్ఛందంగా బయలుదేరడం జరిగిందన్నారు. 25 వసంతాల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం చేయబోతున్న తెలంగాణ ప్రజానీకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహమూద్, జిత్తూరి నాగరాజు, పరిగి శ్రీనివాస్, వీరేశం గౌడ్, నీలి యాదగిరి, వినయ్, సాయి, అనిస్ తదితరులు పాల్గొన్నారు.

# చేజారి పోతున్న కాంగ్రెస్ పార్టీ

◆ కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి ◆ సమన్వయం చేయలేక పోతున్న నియోజక వర్గ ఇంచార్జీలు
◆ గ్రామ గ్రామాన గ్రూపులే గ్రూపులు ◆ పట్టించుకొని జిల్లా పార్టీ అధ్యక్షుడు ◆ ప్రజల మన్ననలు పొందలేక పోతున్న కాంగ్రెస్
◆ జాడ లేని స్థానిక ఎన్నికలతో పల్లెల్లో, గ్రామాల్లో వెనుకబడిపోతున్న అభివృద్ధి ◆ పడకేస్తున్న పారిశుద్ధ్యం

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన అభాసుపాలౌ తుందనే విమర్శలు సర్వత్రా వెలువడుతున్నాయి. ఎన్నికల ముందు బహిరంగ సభల్లో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాలకు కొంతమంది ఆకర్షితులై, పది సంవత్సరాలుగా పాలన సాగించిన కేసీఆర్ ప్రభుత్వం పై అసంతృప్తి వల్లనో , ప్రభుత్వం మార్పిడి చేయాలనో కారణం ఏదైనా కాంగ్రెస్ పార్టీకి అధికారం కలిసి వచ్చినప్పటికీ ప్రజల మన్ననలు పొందలేక పోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏ గ్రామంలోనైన మండల స్థాయిలోనైనా జిల్లా స్థాయి వరకు అలుగుళ్లు, గులుగుళ్లు ,కోపాలు వారి స్వంత నాయకులపైననే ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం విడ్డూరంగా ఉంది.కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు లేని చోట నియోజక వర్గం ఇంచార్జిలను నియమించినప్పటికీ కార్యకర్తలను సమన్వయం చేయలేని దుస్థితే నెలకొంటుంది.కొంత మంది నియోజక వర్గం ఇంచార్జీలు ఆ నియోజక వర్గ శాసన సభ్యులకు అమ్ముడు పోయి వారి చెప్పు చేతుల్లోనే అడుగులకు మడుగులు ఒత్తుతున్నట్లు స్వయాన స్వంత పార్టీ నాయకులే చర్చించుకోవడం విశేషం.పార్టీ అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన వారిమి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మా బతుకులు జెండాలు మోయడమేనా అంటూ కొందరు మానసికంగా కృంగి పోతూ పార్టీ కి దూరంగా ఉంటున్నారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు పట్టించుకోవడం లేదంటూ పలువురు మండిపడుతున్నారు.పాలన పగ్గాలు చేపట్టి సుమారు 16 నెలలుగడుస్తున్నప్పటికీ స్థానిక ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల పల్లెలు,గ్రామాల్లో పారిశుధ్యం పడకేస్తుండటంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం.స్పెషల్ అధికారులను, కార్యదర్శులను ప్రజలు పారిశుధ్యం పై నిలదీస్తే మమ్మల్ని ఏం చేయమంటారు ఇప్పటికే మేము స్వంతంగా అప్పులు చేస్తూ కార్మికులకు జీతాలు ఇస్తూ నడిపిస్తున్నామంటూ చేతులెత్తేస్తూ దాటేస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నప్పటికీ ,ఉచిత ప్రయాణం పై కూడా సర్వత్రా విమర్శలే ఎవరు పెట్టుమన్నారు,ఎవరి కోసం పెట్టారు వారు అధికారంలోకి రావడానికి మమ్మల్ని వాడుకున్నారు అంటూ మహిళ నోట వ్యతిరేక వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.రైతు భరోసా,రుణాల మాఫీ పూర్తి స్థాయిలో చేయలేకపోవడం,పింఛన్లు మంజూరు చేయక పోవడం ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో గుది బండలా మారనున్నాయి.ఇప్పటికైనా కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేస్తే గాని లేకపోతే రాష్ట్రంలో పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకమే అనే చర్చ సాగుతోంది.

## రజతోత్సవ సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ దూల్మిట్ట మండల కేంద్రాలతో పాటు మండలంలోని గ్రామాల నుండి బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. సభకు వెళ్లే వాహనాలను బి ఆర్ ఎస్ మద్దూర్ దూల్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ మంద యాదగిరి లు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. అంతకుముందు మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో చేపట్టిన రజతోత్సవ సభకు మండల కేంద్రాలతో పాటు గ్రామాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు జాబితాను

### పరిశీలిస్తున్న ఎంపీడీవో సంగ్రామ్







నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పరిశీలించిన ఎంపీడీవో సంగ్రామ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫస్ట్ లిస్టులో అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూర ప్రకారం పేద పూరి గుడిసెలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అలాగే ఎంపిక చేసిన వారు అందరూ ఇండ్లు కట్టుకోవాలని దశలవారీగా బీస్ మెంట్ బిల్ ఒకటి రూఫ్ లెవెల్ బిల్లు ఒకటి స్లాబ్ లెవెల్ బిల్లు ఒకటి పూర్తిగా ఇల్లు కాగానే ఫైనల్ బిల్లు వస్తుందని వారు అన్నారు అలాగే ప్రభుత్వం ఇచ్చిన ప్లానింగ్ లో మాత్రమే ఇల్లు నిర్మాణం చేపట్టాలని అందుకోసమే ఈ పరిశీలన చేస్తున్నామని వారికి తెలియజేసిన నిజాంపేట్ ఎంపీడీవో సంగ్రామ్ ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు వివిధ గ్రామాల నాయకులు లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎచ్ఇఎల్ ఎంప్లాయిస్ సైబర్ కాలనీలో అక్రమ నిర్మాణాలపై నివాసితుల ఆందోళన




రామచంద్రపురం మేజర్ న్యూస్...తెల్లాపూర్ పరిధిలోని బిఎచ్ఇఎల్ ఎంప్లాయిస్ సైబర్ కాలనీలో అక్రమ అపార్ట్‌మెంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా నివాసితులు శాంతియుత నిరసన చేపట్టారు. హెచ్ఎమ్‌డిఏ ఆమోదించిన లేఅవుట్ ప్రకారం వాణిజ్య సముదాయానికి కేటాయించిన స్థలాన్ని రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఉపయోగిస్తున్నారని వారు ఆరోపించారు. హెచ్ఎమ్‌డిఏ ఆమోదించిన గేటెడ్ కమ్యూనిటీ నిబంధనలకు విరుద్ధంగా, తెల్లాపూర్ మున్సిపల్ అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని నివాసితులు ఆరోపిస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీ సొసైటీ ప్రెసిడెంట్ మరియు సొసైటీ బాడీతో సంప్రదించకుండా, ఎలాంటి (నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్) లేదా అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగుతోందని వారు పేర్కొన్నారు.తగిన మౌలిక వసతులు, సెట్ బ్యాక్ లేకుండానే నిర్మాణం జరుగుతోందని, మున్సిపల్ మరియు హెచ్ఎమ్‌డిఏ అధికారుల పలుమార్లు వీరి దృష్టికి తీసుకెళ్లినా వారు ఏమాత్రం స్పందించడం లేదు ఈ నిర్లక్ష్యంపై కాలనీ నివాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాలనీకి సంబంధించిన ఎస్టీపీ (సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) నిర్వహణ పూర్తి బాధ్యత కాలనీ మెయింటెనెన్స్ కమిటీకి ఉన్నప్పటికీ, తెల్లాపూర్ మున్సిపల్ అధికారులు ఐదు అంతస్తుల అపార్ట్‌మెంట్ డ్రైనేజీ కనెక్షన్‌ను కాలనీకి చెందిన 6-ఇంచుల డ్రైనేజీ లైన్‌కు అనుసంధానం చేశారని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కాలనీలో డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని వారు తెలిపారు. ఈ ఎస్టీపీని తెల్లాపూర్ మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని నిర్వహించాలనే డిమాండ్‌ను వారు ఉంచారు."ప్లాన్ లేకుండా బిల్డింగ్ వద్దు %-% మా భవిష్యత్తు నాశనం చెయ్యొద్దు!","అక్రమ నిర్మాణాలను తొలగించండి","ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేపట్టాలి","గుండా గిరి వద్దురా, న్యాయపోరాటమే ముద్దురా"అనే నినాదాలతో నివాసితులు నిరసన నిర్వహించారు.నివాసితులు తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# వర్షం మాటున లీ ఫార్మా పరిశ్రమ నిర్వాకం

## - వాతావరణం లోకి విషవాయువులు విడుదల - స్థానికుల ఆరోగ్యాలపై ప్రభావం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని లీ ఫార్మా పరిశ్రమ నిబంధనలు ఉల్లంఘిస్తూ యదేచ్ఛగా వర్షం మాటున రసాయన విశా వాయువులను వాతావరణం లోకి విడుదల చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విష వాయువులు గాల్లోకి చేరి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమ వ్యవహారంపై తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. వర్షాన్ని అదులుగా చేసుకొని పరిశ్రమ యజమాన్యం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని తీవ్రంగ మండిపడుతున్నారు. ఎదురుగా వచ్చే వ్యక్తులు వాహనాలు కనిపించకుండా మంచు తెరలు కమ్మినట్లుగా విషవాయువులు వ్యాపించాయని తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమపై పిసిబి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొనడం నా అదృష్టం

## : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సంగారెడ్డి మేజర్ న్యూస్....సంగారెడ్డిలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ అభివృద్ధి సాధించిందని కొనియాడారు. ఎలుకతుర్తి వద్ద జరిగిన సభకు సంగారెడ్డిలోని వివిధ మండలాల నుండి సుమారు 5,000 మంది కార్యకర్తలు ఉత్సాహంగా తరలి వెళ్లినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారం సాధించిందని ఆరోపించారు. ప్రజల ఆశలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరా యాదవ్ మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు కార్యదర్శి నరసింహులు శ్రీధర్ రెడ్డి జలంధర్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఫార్మసిస్టులు



సిద్దిపేట:మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఫార్మసిస్టుల హెూదాను ప్రభుత్వం ఫార్మసీ ఆఫీసర్ గా మార్చిందని ఈ మేరకు ఈ నెల 26 న ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఫార్మా సొసైటీ ఉపాధ్యక్షులు పాల సందీప్ కుమార్. ఈ మేరకు ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా వారు వివరాలు తెలియజేస్తూ వైద్య,విద్య, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్,వైద్య విధాన పరిషత్ లలో పనిచేస్తున్న ఫార్మసిస్టు గ్రేడ్-1 ఉద్యో గులను ఫార్మసీ ఆఫీసర్స్ గా,ఫార్మసీ సూపర్ వైజర్లను చీఫ్ ఫార్మసీ ఆఫీసర్లుగా మార్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి,హెల్త్ సెక్రట రీ,హెల్త్ కమిషనర్,డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి సహకరించిన టి.జి. పి.ఎ.రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్,రాష్ట్ర యూనియన్ నాయకులకు,జిల్లా యూనియన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్థిక సమస్యలతో ఓమహిళ ఆత్మహత్య




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ఆర్థిక సమస్యలు,జీవితంపై విరక్తి చెంది ఓమహిళ ఉరి వేసుకుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కుకునూరుపల్లి మండల పరిధిలోని కొనయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కొనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల కలవ్వ గత 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది భర్తతో విభేదాలు రావడంతో విడాకులు తీసుకొని తల్లిదండ్రుల వద్ద కూతురుతో కలసి జీవనం సాగిస్తున్నది. శనివారం రాత్రి భోజనం చేసి 9:00 గంటల సమయంలో ఇంట్లోకి వెళ్లి ఇంట్లో నుంచి బయటకి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా తన చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. కలవ్వకి 10సం,కూతురు(హర్ష)ఉన్నంది. కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు ఎవరు కారణం కాదని ఆర్థిక సమస్యలు,భర్త దూరంగా,ఒంటరిగా ఉండడంతో జీవితంపై విరక్తి చెంది. ఆత్మహత్య చేసుకున్నదని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాలాజీ నగర్ లో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ తాగునీరు వృధా



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక బాలాజీ నగర్ లోని మిషన్ భగీరథ పైప్లైన్ లీకై పెద్ద ఎత్తున తాగునీరు రోడ్డుపై వృధాగా పోతున్న పట్టించుకునే వారే లేరని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి వృధాను అరికట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పై ఉందని వెంటనే మరమ్మతు చర్యలను చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నేడు జిన్నారంలో భూభారతి అవగాహన సదస్సు

## కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

జిన్నారం మేజర్ న్యూజ్:ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి అవగాహన సదస్సు జిన్నారం మండలంలో కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు ప్రారంభిస్తున్నట్లు తాసిల్దార్ బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రైతులు, నాయకులు సకాలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# దారులన్నీ ఓరుగల్లు వైపే

## - మండలం నుండి వెయ్యి మందితో ఆవిర్భావ సభకు పడమటి అనంత్ రెడ్డి




కొండాపూర్ మేజర్ న్యూస్: భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ రజతోత్సవ దినోత్సవ సందర్భంగా ఈరోజు చలో వరంగల్ బహిరంగ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి తెలంగాణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చలో వరంగల్ బహిరంగ సమావేశాన్ని విజయవంతం చేయుట అందులో భాగంగా అందులో ఈరోజు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వరంగల్ సభకు బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆనంత్ రెడ్డి మాట్లాడుతూ నేను జరుగుతున్న బి ఆర్ఎస్ భారీ బహిరంగ సభ కనివిని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నారని తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలలో దేశంలోని అగ్రగామిగా నిలిచిందన్నారు. అభివృద్ధి సంక్షేమంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసిఆర్ గారిదేనని తెలిపారు. మండలం నుండి సుమారు 1000 మందితో వరంగల్ సభకు వెళ్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ సమావేశానికి వస్తున్న సందర్భంగా లక్షలాదిగా ప్రజలు తరలి వెళు న్న టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ వాదు లు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చలో వరంగల్ బహిరంగ సభకు వెళ్లారు.

# వరంగల్ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

## - జిన్నారం, బొల్లారం మున్సిపల్ నుంచి పెద్ద ఎత్తున తరలిన నాయకులు, కార్యకర్తలు



జిన్నారం మేజర్ న్యూస్ : జిన్నారం మండలంతోపాటు బొల్లారం మున్సిపల్, గడ్డపోతారం మున్సిపాలిటీల నుండి వరంగల్ రజోత్సవ సభకు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం తరలి వెళ్లారు. జిన్నారం మండల కేంద్రంలో ఉద్యమకారుడు వెంకటేశం గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి గులాబీ జెండాను ఎగరవేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి వరంగల్ సభకు వాహనాల్లో తరలి వెళ్లారు. బొల్లారం మున్సిపాలిటీలో పార్టీ శ్రేణులతో కలిసి మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి గులాబీ జెండాను ఎగరవేసి భారీ కాన్వాయ్ తో వరంగల్ సభకు తరలి వెళ్లారు. గులాబీ జెండాలతో మండలంతో పాటు మున్సిపాలిటీలు కార్యకర్తల జై తెలంగాణ నినాదాలతో దద్దరిల్లిపోయాయి. సభకు తరలి వెళ్లిన వారిలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వి. వేణుపాల్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సతీష్, బీరప్ప యాదవ్, నాయకులు రత్నం, పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్, మాజీ ఎంపిటిసి ఆకుల భార్గవ్, మాజీ సర్పంచ్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మోహన్, నరసింహారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సభకు వెళ్లారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలిన బి.ఆర్.ఎస్ శ్రేణులు



చేర్యాల/మేజర్ న్యూస్ : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో చేపట్టిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు చేర్యాల మండలంలోని కడవేరు గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగాపార్టీ నాయకులు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ అధినేత కేసిఆర్ చేపట్టిన రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బి,ఆర్,ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని జాలపల్లి గ్రామంలో బి,ఆర్,ఎస్, మండల నాయకులు చొప్పరి సాగర్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జాలపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో చేపట్టిన రజతోత్సవ సభకు గ్రామం నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24న ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ తల్లి పండుగ శనివారం రాత్రి ముగిసింది. ఆదివారం ఆలయంలో గ్రామ మాజీ సర్పంచ్ నాచగోని పద్మ లక్ష్మణ్ గౌడ్ తోపాటు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు కుల సభ్యులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం రజతోత్సవం సందర్భంగా ఆదివారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి భారత రాష్ట్ర సమితి జెండాను ఆవిష్కరించి చలో వరంగల్ బహిరంగ సభ సందర్భంగా యాత్రను ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి సుమారు 6000 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి, శంకరంపేట్ మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సుభాష్, రాఘవులు రామచందర్ పటేల్, భూపాల్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .





## టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన

### రాయికోడ్ మండల నాయకులు,కార్యకర్తలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రం వరంగల్, హన్మకొండ జిల్లా ఎలకుర్తిలో తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఆదివారం నాడు భారీగా తరలివెళ్లారు, ముందుగా మండల కేంద్రమైన రాయికోడ్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేసి జై తెలంగాణ జైజై తెలంగాణ జై కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ బస్ లలో,వారి స్వంత వాహనాలలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు,అభిమానులు తరలివెళ్లారు.



## వరంగల్ సభకు తరలి వెళ్లిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

### తూప్రాన్ మండలం నుండి భారీగా బయలుదేరిన కార్యకర్తలు

### తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి వరంగల్ సభకు బయలుదేరిన తూప్రాన్ మండలం యావపూర్ కిష్టాపూర్. గుండేడిపల్లి. మాజీ సర్పంచ్ శ్రీలత రాజిరెడ్డి. మండలంలోని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ సభకు బయలుదేరిన కార్యకర్తలు ప్రజలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులే తప్ప కాంగ్రెస్ పార్టీ వచ్చినప్పటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ఎక్కడ చేయలేదని గత ప్రభుత్వంలోనే కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్ల భారీగా వ్యవసాయం చేసుకుంటున్నారు రైతులు కూడా ఎండాకాలంలో వాగులు పొంగిపొరుతున్నాయి అంటే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విజయమని బహిరంగంగా గ్రామీణ ప్రజలు పట్టణ ప్రజలు ఎప్పుడు ఎలక్షన్లో వస్తాయో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకుంటామంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి. మాజీ గ్రామ ఉప సర్పంచ్. మాజీ వార్డ్ నెంబర్లు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతులకు : నష్టపరిహారం వెంటనే చెల్లించాలి



చేర్యాల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల భాస్కర్ రెడ్డి ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షం వల్ల చేతికి వచ్చిన వరి పంట అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి-ంలో పంటలను పరిశీలించి పంట నష్టపరిహారం నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చేర్యాల, కొమురవెల్లి, దూల్ మీట, మద్దూరు మండలాలలోని పలు గ్రామాల్లో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ రజతోత్సవ దినోత్సవ సందర్భంగా ఈరోజు చలో వరంగల్ బహిరంగ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి తెలంగాణ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చలో వరంగల్ బహిరంగ సమావేశాన్ని విజయవంతం చేయుటకు వస్తున్నారు. అందులో భాగంగా అందులో ఈరోజు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసి బిఆర్ఎస్ నాయకులు గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించిన కెసిఆర్ గారికి మద్దతుగా వరంగల్ సమావేశానికి వెళ్తున్నా మన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు సమావేశానికి వస్తున్న సందర్భంగా లక్షలాదిగా ప్రజలు తరలి వెళ్తున్న టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు.

# జోయా కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా సోనమ్ కపూర్ అహూజా

## ● లగ్జరీ వజ్రాల నగల ఆటోగ్రాఫ్ కలెన్ ఆవిష్కరణ ● టాటా గ్రూప్కు చెందిన వజ్రాల నగల బొటిక్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : జోయా... మై ఎంబ్రేస్ పేరుతో ఒక ఆటోగ్రాఫ్ కలెక్షన్ ను సగర్వంగా పరిచయం చేసింది. ఇది ఈ లగ్జరీ బ్రాండ్ను సులభంగా గుర్తించే మార్గం. చక్కటి ఆభరణాలను అర్థవంతమైన వేరబుల్ ఆర్ట్ పీస్ల ద్వారా అనుభవించే విధానాన్ని వునర్నిర్వచించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ కాలాతీత సేకరణలోని ఉద్వేగభరితమైన ప్రతీక జోయా. ఇది మహిళలు తన అన్ని రంగులను సంతోషంగా ఆలింగనం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రతిరోజూ, ప్రతి క్షణం ఆమె అలాగే జీవిస్తుంది; ప్రతి వర్ణం, ప్రతి నీడ, ఆమె తన ప్రతి అంశాన్ని ప్రేమిస్తుంది; ఆమె తాను అయినందుకు కలిగిన ఆనందాన్ని సంబరంగా చేసుకుంటుంది; ఆమె కౌగిలిలో ఆమె సజీవంగా అనిపిస్తుంది. కాలాతీతమైన ఆకర్షణతో యవ్వనంగా ఉండే జోయా వారి మై ఎంబ్రేస్ ప్రతిరోజూ మిమ్మల్ని అప్రయత్నంగా ఎలివేట్ చేయడానికి రూపొందించిన నగల ద్వారా నిరాడంబరతలోని అందాన్ని కనుగొనడానికి ఒక ఆహ్వానం. ఈ సందర్భంగా జోయా బిజినెస్ హెడ్ అమన్ప్రీత్ అహ్లూవాలియా మాట్లాడుతూ, మహిళలు జీవితంలో ఎన్ని పాత్రలు పోషించినా, తాము ఎలా ఉన్నామనే ఆనందాన్ని జరుపుకోగలగాలి అని మేము జోయాలో ఎప్పుడూ నమ్ముతున్నాము. ఈ కలెక్షన్ 'సజీవం' అని అర్థం వచ్చే జోయా ఆత్మకు వెళ్తుంది. మై ఎంబ్రేస్ స్వీయ-అంగీకారానికి చిహ్నంగా మారుతుంది, ఎందుకంటే మీరు ఎవరన్న విషయాన్ని గుర్తించి, మిమ్మల్ని మీరే కౌగిలించుకున్నప్పుడు, మీ సొంత చర్మంలో సౌకర్యవంతంగా ఉన్నప్పుడే మీరు నిజంగా సజీవంగా ఉంటారు అని చెప్పారు. సింబాలిక్ ప్రొడక్ట్ గా రూపొందించడం, ఈ సేకరణను మరింత విలువైనదిగా, నా హృదయానికి దగ్గరగా చేస్తుందని ప్రముఖ నటి సోనమ్ కపూర్ అహూజా అన్నారు. జోయాకు కొత్త బ్రాండ్ అంబాసిడర్గా తన స్నేహాన్ని స్థిరపరచుకున్నారు. ఈ కలెక్షన్ భావోద్వేగ సారం ఆమె వివరించే ప్రచార చిత్రంలో కనిపిస్తుంది. బంగారు ఆభరణాలను అలంకరించే విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన జోయా సమై ఎంబ్రేస్'లో 26 ట్రేడ్ మార్క్ డిజైన్లు ఉన్నాయి. సొగసైన గాజులు, బ్రేస్ లెట్లు, పెండెంట్లు, హై గ్లాస్ రింగ్ లు, చెవిపోగులు డిజైన్ లో సరళతను ప్రతిబింబిస్తాయి. ఇవి వారి కళానైపుణ్యంలో ముఖ్యమైనవి. సెల్ఫ్-ఎంబ్రేస్ భావోద్వేగ ప్రేరణ గొప్ప శిల్ప చైతన్యంతో ఇంజనీరింగ్ అద్భుతాల సమ్మేళనంతో నిరంతర ప్రవాహంగా ఉంటుంది. ప్లాటినం, రోజ్ గోల్డ్ కలయిక, సేకరణ గ్రాఫిక్ ఆధునికతను మరింత మెరుగుపరుస్తుంది. బంగారం, వజ్రాల కలయికలో సెల్ఫ్ ఎంబ్రేస్కు చిహ్నమైన నగలను ధరించవచ్చు. మై ఎంబ్రేస్ అనేది జోయా వారి డిజైన్ ఇన్నోవేషన్. ఇది ఒక ప్రముఖ నేపథ్యంలో ఒకే పియర్ ఆకారంలో ఉన్న వజ్రాన్ని కలిగి ఉన్న ఒక ప్రత్యేకమైన ఆకారవు గాజుగా ట్రేడ్ మార్క్ అయింది. ఒక్కటిగా లేదా జతగా ధరించే జోయా వారి మైం ఎంబ్రేస్.. ప్రతి ఒక ఆభరణాల సేకర్తల వార్డ్ రోబ్ లో తప్పనిసరిగా ఉండవలసిన భాగం. ఇది మీ ప్రామాణికతలో సౌకర్యవంతంగా ఉండటానికి గుర్తు చేసే మెరిసే తాళిబొట్టు, స్వీయ-అంగీకారానికి చిహ్నం, మీ సంతోషకరమైన ఆత్మలో ఆనందించడానికి చిహ్నం.

# రాహుల్ ఛాతి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## ప్రారంభించిన శేరిలింగంపల్లి ఇన్చార్జి రవికుమార్ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ గౌలి దొడ్డిలో రాహుల్ ఛాతీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి ఇన్చార్జి రవికుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు మెరుగైన వైద్యం చేయించుకోవాలంటే కార్పొరేట్ ఆస్పత్రిలో డబ్బులు వెచ్చించి వైద్యం చేయించుకునే స్థితిలో లేక చాలామంది పేదవారు ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. ఇలాంటి హాస్పిటల్ ముందుకు వచ్చి ఉచిత టెస్టులు, ఉచితంగా మందులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ ఆస్పత్రి యజమాన్యాన్ని అభినందించారు. ఈ ఉచిత వైద్య క్యాంపులో బీపీ, షుగర్, లివర్ టెస్ట్, కిడ్నీ టెస్ట్, కొలెస్ట్రాల్, ఐరన్ టెస్ట్ లాంటి ఉచితంగా టెస్టులు చేసి వాటికి అనుగుణంగా మందులు అందించారు. స్థానిక పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని రవికుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ చైర్మన్ రాహుల్, ఆయన సతీమణి నీలిమ, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ రాజు, సీనియర్ నాయకులు సీతారామరాజు, కృష్ణంరాజు , రమా, శోభ, వినయ్ ,శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్, డైమండ్స్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను తమ కస్టమర్ల కోసం ప్రకటించింది. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టోన్స్ అండ్ అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25శాతం వరకు తగ్గింపు అందిస్తోంది. ఈ పండుగ కొనుగోలు అనుభూతిని మరింత లాభదాయకంగా మార్చడానికి, అడ్వాన్స్ బుకింగ్ లతో ఉచితంగా వెండి నాణెం అందిస్తోంది. కస్టమర్లు కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10శాతం చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చు. ఈ పండుగ ఆఫర్ల గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.సి. అహ్మద్ మాట్లాడుతూ విలువైన కస్టమర్లతో శాశ్వత సంబంధాలను ఏర్పరుచుకోవడానికి ఈ ప్రత్యేకమైన ఆఫర్లు ఒక మార్గం అని అన్నారు. కొత్త ఆరంభాలకు శ్రీకారం చుట్టడానికి అక్షయ తృతీయ పర్వదినాన్ని ఒక శుభ సమయంగా అందరూ భావిస్తారని అన్నారు.

# నేడు మహిళల సమస్యలపై జాతీయ మహిళా కమీషన్‌ద్వారా విన తుల స్వీకరణ

## -జిల్లా అభివృద్ధి అధికారి అక్కేశ్వర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రీయ మహిళా ఆయోగ్ "ఆప్కేద్వార్-మహిళా జన్ సున్వాయి"పేరుతో ఈనెల 28వ తేది సోమవారం ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం6.00 గంటలవరకు బేగంపేట్ టూరిజం ప్లాజాలోని సమాగమం హాల్‌లోగల రెండవ అంతస్థులో జాతీయ మహిళా కమీషన్‌ద్వారా మహిళల సమస్యలను నేరుగా స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా అభివృద్ధి అధికారి అక్కేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. మహిళలు తమ ఫిర్యాదులను,వినతులను నేరుగా జాతీయ మహిళా కమీషన్‌కు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు

# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి అమానుషం

## తెలంగాణ మున్నూరు కావు మార్క్స్ రాష్ట్ర డైరెక్టర్ ఇందూరి లత



మలక్‌పేట్, మేజర్‌న్యూస్ : జమ్మూ కాశ్మీర్ దాడిలో అమాయక ప్రజలను చంపడం ఆమన వేయ చర్య అని ఈ సంఘటన తనను చాలా బాధ కలిగించిందని తెలంగాణ మున్నూరు కావు మార్క్స్ రాష్ట్ర డైరెక్టర్ మరియు మలక్పేట్ కాన్స్టెన్సీ సైదాబాద్ వార్డ్ మెంబర్ ఇందూరి లత గారు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వారిని క్షమించకూడదని భారతదేశ ప్రతిష్టను దిగజాడానికి కొంతమంది ఉగ్రవాదులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రతి ఒకరు ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న సైనికుల సేవకు తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని ఇందూరి లత గారు అనడం జరిగింది.

# పహల్గామాలో హిందూ యాత్రికుల పై జరిగిన దాడిని నిరసిస్తూ ఇంజాపూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 27 ) : కాశ్మీర్ పహల్గామాలో హిందూ యాత్రికులపై టెర్రరిస్టుల దాడిని నిరసిస్తూ శనివారం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం ఆధ్వర్యంలో ఇంజాపూర్ హనుమాన్ మందిరం నుండి కమాన్ వరకు క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన హింధువులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా కొండ్రు పురుషోత్తం మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గామ లో హిందువుల పై జరిగిన ఉగ్రదాడికి ప్రతి చర్యగా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, యువ మోర్చా రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ నోముల కార్తీక్ గౌడ్, ఎస్ టి మోర్చా రాష్ట్ర కోశాధికారి దారవత్ శ్రీనివాస్ నాయక్, మాజీ కౌన్సిలర్ కడారి శ్రీలత అనిల్ కుమార్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్, జిల్లా యువమోర్చా నాయకులు మల్లెల ప్రేమ్ సాయి, బిజెపి నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి, కమదానం మోహన్ గౌడ్, నక్క రవీందర్ గౌడ్, మల్లెల ఉపేందర్, మల్లెల రామకృష్ణ, మల్లెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతి

శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28) చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. శంకర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డం లక్ష్మయ్య (44), ఆదివారం రోజున బుల్కాపూర్ గ్రామ శివారులో గల గూడెపు ఓడక కుంటలో(చెరువు) లో చేపలు పట్టడానికి వెళ్లి, ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య జయమ్మ చుట్టుప్రక్కల ఎక్కడ వెతికిన కనబడకపోవడంతో, మధ్యాహ్నం 12 సమయంలో అక్కడ చెరువులోకి చూడగానే భర్త శివంగా పడి ఉండడం చూసిందని తెలిపారు. తన భర్తకు గతంలో కూడా మూర్చ,ఫిట్స్ వస్తుందని, గతంలో కూడా నాలుగైదు సార్లు ఫిట్స్ వచ్చి కింద పడిపోయేవాడని తెలిపింది. ఇప్పుడు కూడా చెరువులోకి వెళ్లగానే ఫిట్స్ వచ్చి ఉంటుందని, దీనివల్ల చనిపోయి ఉంటాడని పోలీసులకు సమాచారం ఇచ్చింది. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కరాటే శారీరక అభివృద్ధి, ఆత్మరక్షన పెంచుతుంది : కరాటే మాస్టర్ యాదగిరి

కందుకూరు, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 27): కరాటే శారీరక అభివృద్ధితో పాటు, ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని కరాటే మాస్టర్ యాదగిరి అన్నారు. మండలంలోని లేమూర్‌లో కె. యాదగిరి ఆధ్వర్యంలో కలర్‌బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. పలు గ్రామాల నుండి శిక్షార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏ.మేఘనాథ్‌రెడ్డి, కె.రాణప్రతాప్‌రడ్డి, డిల్లీ శ్రీధర్, ఎడ్ల నారాయణ, సీహెచ్ అంజనేయులు, శ్రీధర్, సీహెచ్ బాల్‌రాజ్, మాస్టర్స్ శివ, నాగరాజు, మహిపాల్, శ్రీధర్, భాస్కర్, అనూష, మహాలక్ష్మి, వైశాలి, ఆదిత్య, యుగేందర్, నవీన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు తరలిన చేవెళ్ల బీఆర్‌ఎస్ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) ః చేవెళ్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరంగల్‌లోని ఎల్కతుర్తి జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఆదివారం ఉదయం నాయకులు తమ తమ గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల మండలం నుంచి ఛలో వరంగల్ సభకు పెద్ద ఎత్తున్న తరలివెళ్లడం జరిగిందని, తెలంగాణలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.

# హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు

## ఆదివారం రోజున బయలుదేరి వెళ్లిన కొల్చారం మండలం



బిఆర్ఎస్ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీ (ఒకప్పటి టీ ఆర్ ఎస్) ఇప్పటి బిఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవాన్ని వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సభకు కొల్చారం మండలం బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు గ్రామ గ్రామాల్లో పార్టీ జెండా ఎగరవేసి జై కేసీఆర్ జై కేటీఆర్ జై హరీష్ రావు జై సునీతమ్మ అని నినాదాలు చేసి సభకు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు ప్రతిపక్ష హెూదాలో మొట్టమొదటి భారీ బహిరంగ సభగా చెప్పుకోవచ్చు అందరి చూపు కేసీఆర్ వైపే అనిపిస్తుంది కొల్చారం జెడ్పిటిసి మేఘమాల సంతోష్ మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లో మాదే పైచేయి కాంగ్రెస్కు బుద్ధి చెప్పే రోజులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభివృద్ధి పనులు నెరవేర్చలేకపోయిందని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిపోతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ యువత అధ్యక్షులు సంతోష్ రావు కొల్చారం మండలం జడ్పిటిసి సంతోష్ మేఘమాల ఎంపీపీ కాశీనాథ్ మంజుల నరేందర్ రెడ్డి బాగా రెడ్డి పిల్లల రాజా గౌడ్ కుల్చారం తాజా మాజీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్ దుర్గ ప్రసాద్ గౌడ్ గ్యాస్ కృష్ణ వై కృష్ణ హరికెల నాగయ్య ముత్యం అనిల్ కుమార్ కమ్మరి దుర్గపతి చౌదరి గారి ప్రవీణ్ వరిగుంతం శ్రీధర్ గౌడ్ చిన్నారపుప్రభాకర్ కోనాపూర్ మోతుకు మల్లేశం సోమనర్సింహులు పొతంశెట్టిపల్లి రాజేష్ యాద గౌడ్ సురేష్ చిట్యాల యాదయ్య. ఇంద్రసేనారెడ్డి యువత విభాగం అధ్యక్షులు రవీందర్ శ్రీకాంత్ ఆంజనేయులు రవితేజ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉగ్ర దాడి నిరసిస్తూ కాజిపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రవాద దాడిని నిరసిస్తూ గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద దాడిలో అమరులైన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ మాట్లాడుతూ... భారతదేశ సమగ్రత ఐక్యతకు చిచ్చు పెట్టాలని పాక్ ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ చేసిన పాపానికి శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగ్రదాడులకు పాల్పడ్డ తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- పహల్గంలో టూరిస్టులపై జరిగిన దాడిని పిరికిపందచర్య
- మరణించిన, గాయపడిన వారిని పూర్తిగా ఆదుకోవాలి
- శాంతిని నెలకొల్పే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలి
- ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలి
- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

పటాన్ చెరు మేజర్ న్యూస్... ఉగ్రదాడులకు పాల్పడ్డారు తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ నాయకులు హరినాథ్ రెడ్డి, హాసన్ లు డిమాండ్ చేశారు. కాశ్మీర్ లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆదివారం పట్టణంలోని శ్రామిక్ భవన్ దగ్గర ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పహల్గాం లో టూరిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భద్రతా వైఫల్యం వల్ల ఇలాంటి ఘటన జరిగిందని అన్నారు. ఈ ఘటనలో 28 మంది చనిపోయారని, దాదాపు 30 మందికి పైగా గాయపడ్డారని అన్నారు. చనిపోయిన వారి కుటుంబాల తో పాటు గాయపడిన వారిని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు, నిఘా వర్గాలు హెచ్చరించిన కాశ్మీర్ లో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు జరపాలని వారు డిమాండ్ చేశారు, వెంటనే కాశ్మీర్ ప్రాంతాల్లో టూరిస్టులు పర్యటించే విధంగా శాంతిని నెలకొల్పే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఉగ్రవాద దాడులకు పాల్పడిన దుండగులను పట్టుకొని వెంటనే కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు హరినాథ్ రెడ్డి, రాహుల్, హాసన్, సంతోష్ కుమార్ గౌడ్, రాజశేఖర్, భార్గవ్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవీరభద్రేశ్వరుడికి,ముమ్మదేవి

## - అమ్మవారికి ప్రతేక పూజాకార్యక్రమాల నిర్వహణ



రాయికోడ్ మేజన్ న్యూస్....సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేతవీరభద్రేశ్వరుడికి,ముమ్మదేవి అమ్మవారికి ఆదివారం చైత్ర మాస అమావాస్య ను పురస్కరించుకుని అర్చకులు అభిషేకం, ప్రతేక పూజాకార్యక్రమాలు నిర్వహించి మహా హారతిని ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు,అనంతరం ముమ్మదేవి అమ్మవారి సన్నిధిలో కమిటీ సభ్యులు,శ్రీవీరభద్రేశ్వర ఆలయంలో రాంతీర్థం గ్రామానికి చెందిన గణపతి రెడ్డి వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేయడం జరిగింది.

### ఈ దేశంలో ఉంటూ ....ఈ దేశం తిండి తింటూ ......

# పరాయి దేశం పాట పాడే వారిని దేశ ద్రోహులుగా ప్రకటించాలి

## - వారిపై కఠినమైన చర్యలు తీసుకోవా : టెలికం బోర్డు మెంబర్ బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్



పటాన్ చెరు మేజర్ న్యూస్....ఈ దేశంలో ఉంటూ ఈ దేశం తిండి తింటూ పరాయి దేశం పాట పాడే వారిని దేశ ద్రోహులుగా ప్రకటించాలి .వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. టెలికం బోర్డు మెంబర్ బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పా హల్గాం జరిగిన సంఘటనలను గుర్తుచేస్తూ ప్రాణాలు కూలిపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది ఎంత దారుణమైన సంఘటన అంటే ఉగ్రవాదులు హిందువుల ముస్లింల అని ప్యాంటులను విప్పదీసి చూసి మరీ కాల్చిన ఆ మతోన్మాద ఉగ్రవాదులను పట్టుకొని బహిరంగంగా కాల్చి చంపాలి అని డిమాండ్ చేయడం జరిగింది. మతోన్మాదులు కొంతమంది ఈ దేశంలో ఉంటూ ఈ దేశం తిండి తింటూ పాకిస్తాన్ ఉగ్రవాదులకు వత్తాసు పలుకుతున్న వారిని వారు ఎవ్వరైనా సరే ఏ మతానికి చెందిన వారైనా సరే వెంటనే దేశద్రోహులు కింద ప్రకటించి వారిని శిక్షించాలని కోరారు అదేవిధంగా దేశానికి ఎలాంటి ప్రమాదం వచ్చిన దేశంలో ఉన్న 140 కోట్ల మంది ఏకమై కులాలకు మతాలకు అతీతంగా దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఉగ్రవాదం నశింప చేసే వరకు 140 కోట్ల మంది ఏకమై దేశభక్తితో భారత ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతుగా ఉండాలని బైండ్ల కుమార్ కోరారు ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ కౌన్సిలర్ శంషాబాద్ రాజు న్యాయవాది ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగడి బాలరాజు పాల్గొనడం జరిగింది.

# అలరించిన బీరప్ప పౌరాణిక నాటక ప్రదర్శన





రాయికోడ్ మేజర్ న్యూస్....తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),ఈఓ శివారుద్రప్ప పర్యవేక్షణలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామివారి జాతర మహెూత్సవాన్ని ఈనెల 17వ తేదీ గురువారం నుండి 22వ తేదీ మంగళవారం వరకు వివిధ పూజాకార్యక్రమాలు,పల్లకి సేవ,రథోత్సవం ఊరేగిం పు,బీరప్ప పౌరాణిక నాటక ప్రదర్శన తో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,కాగా జాతర ముగింపు వరకు ప్రదర్శించిన బీరప్ప పౌరాణిక నాటకం మిగిలిన భాగాన్ని 24వతేది గురువారం నిర్వహించాల్సి ఉండగా వర్షం కారణంగా ఆటంకం కలగడంతో 26వతేది శనివారం రాత్రి నాటకాని ప్రదర్శించారు,ఈ నాటక ప్రదర్శనను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు.